
అమృత్ కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# జరిమానా

-విశాల వియోగి

"సార్! ఈ ఉద్యోగం నాకిప్పించండి సార్! ఇదేనా చివరి ఇంటర్వ్యూ!" ప్రాధేయపూర్వకంగా చెప్పాడు శ్రీధర్.

"ఎందుకనీ!?" ఆశ్చర్యంగా అడిగాడు ఇంటర్వ్యూ ఛైర్మన్ సుబ్బారాయుడు.



"ఈరోజుతో నా వయసు మీరిపోతోంది సార్. ఇక ఏ ఉద్యోగానికీ నాకు అర్హత ఉండదు. ఏజ్ బార్ అవుతాను' ఎంత ఆపుకున్నా కళ్ళెంబడి నీళ్ళుకారాయి.

"ఇన్నాళ్ళూ మరి ఉద్యోగం తెచ్చుకోకుండా ఎందుకున్నావు?" మందలించాడు సుబ్బారాయుడు.

"కనీసం వంద ఇంటర్వ్యూల దాకా చేసి ఉంటాసార్! ఉత్తర, దక్షిణాలతో నా భవిష్యత్ దెబ్బతింటోంది. ప్రతిసారీ తూర్పు తిరిగి దండం పెడుతున్నాను" చెప్పాడు.

"యూకెన్ గో..." సుబ్బారాయుడు సాలోచనంగా.

గది బయట ఇంకా ఇరవైమంది నిరుద్యోగులున్నారు. ఇంటర్వ్యూకు సిద్ధంగా తనకంటే ముందు ముప్పై మంది పైగా ఇంటర్వ్యూకు అటెండ్ అయ్యారు.

ఓ ప్రభుత్వ రంగ సంస్థలో అటెండర్ పోస్టులకు

# మమత కోరిక



తన రొమాంటిక్ పోజులతో సంచలనం సృష్టించి, బాలీవుడ్‌లో దాదాపు ప్రముఖ హీరోలందరితోనూ నాయికగా నటిస్తొన్న మమత కులకర్ణికి ఒక హీరోతో నటించాలనే కోరికుందట. ఆ హీరో ఎవరనుకుంటున్నారు? వయసు మీద పడుతున్నా హీరో వేషాలేస్తున్న ధర్మేంద్ర సరసన నటించాలని ఉందంటోంది మమతా కులకర్ణి. ఎందుకీ కోరికో తెలుసా? మమతా అందాన్ని ఈ మధ్య ధర్మేంద్ర తెగమెచ్చుకున్నాట్ట. అంత మంచి కాంప్లిమెంట్ ఈ మధ్యకాలంలో ఎవరూ తనకివ్వలేదంటోంది మమత!

-మౌర్య.

ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. ఉన్నవి పది పోస్టులు దానికి పెద్ద పోటీ.

ఆఖరికి ఆ సంస్థలో పనిచేసే ఆఫీసర్ల కొడుకులూ, బంధువులూ కూడా దానికి హాజరవుతున్నారు. ఏంచేస్తారు? బయట ఎక్కడా ఉద్యోగాలు రాలేదు. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో క్లాస్‌ఫోర్‌కు కూడా అప్పియర్ కావలసి వస్తోంది.

పరిస్థితి తెలుసు కాబట్టి శ్రీధర్ తన ముఖ్య సమస్య వెల్లడించుకున్నాడు కమిటీ ముందు.

శ్రీధర్ దేవుడికి దండం పెట్టుకోవడానికి శివాలయంకు వచ్చాడు. తనున్న పరిస్థితిలో ఆ దేవుడే కాపాడాలి.

పూజారి ఒక్కడే ఉన్నాడు. హారతి వెలిగించి, తీర్థం ఇచ్చాడు. పొద్దుటి ప్రసాదం కాస్త పెట్టాడు.

"స్వామీ! ఈ రోజుతో నాకు ఏజ్‌బార్ అయిపోతుంది. కాబట్టి ఈ ఉద్యోగం నాకు ఇప్పించాల"ని మొక్కుకున్నాడు

"నాకు ఉద్యోగం వస్తే అభిషేకం చేయిస్తాను"

"ఏజ్‌బార్ అంటున్నావు? ఏ ఉద్యోగానికి?" పూజారి అడిగాడు కుతూహలం ఆపుకోలేక.

"అటెండర్ పోస్టు... "చెప్పాడు వయసు నిబంధనల గురించి పూజారి పెద్దగా నవ్వాడు. ఆపుకోలేకుండా నవ్వాడు.

శ్రీధర్‌కి బాగా కోపం వచ్చింది. అనవసరంగా చెప్పాననుకున్నాడు.నిరసనగా వెళ్ళబోయాడు.

"ఆగుబాబు... నాకు నవ్వొచ్చింది.. మనవారి తెలివి తక్కువ తనానికి... అంతే!" నవ్వాపుకుంటూ చెప్పాడు.

"అదేంటి!"

"ఏముందీ... నువ్వు అడుగుతున్న పోస్టు ప్రభుత్వ యంత్రాంగంలో అతి ఎక్కువ పోస్టు. కనిష్ఠ ఉద్యోగానికి గరిష్ఠ వయోపరిమితి విధించారు. కానీ గరిష్ఠ ఉద్యోగానికి గరిష్ఠ వయోపరిమితి మట్టుకు విధించలేదు" పూజారి మళ్ళీ నవ్వాడు.

శ్రీధర్‌కు తనున్న పరిస్థితుల్లో ఆ జోక్ అర్థంకాలేదు.

"ఏంటో మీ నవ్వు మీరు..." విసుక్కున్నాడు.

"చూడు నాయనా! అత్యున్నత పదవి అయిన ప్రెసిడెంట్‌కు కానీ...ప్రధానికి కాని... ఆ మాటకొస్తే ముఖ్యమంత్రి పదవికి కానీ... వయోపరిమితిలేదు...ఒంట్లో ఓపిక లేకపోయినా సరే... జీవితాంతం పదవిలో కొనసాగవచ్చు"

"దానికి ప్యూన్ పోస్టుకు పోలిక ఏమిటి? మీకు మతిపోయింది" కోపంగా అన్నాడు శ్రీధర్.

"వయో పరిమితి విధించడంలోని అంత సూత్రం ఏమిటి? దేహ ధారుఢ్యం... బుద్ధి బలం... అంటే ఫిజికల్ ఫిట్‌నెస్... మెంటల్ ఫిట్‌నెస్! ప్యూన్ అయినా యాభై ఎనిమిదికో... అరవైకో... రిటైర్ అవుతాడు. ఎందుకూ... ఆ తర్వాత... అతని మెదడు కానీ... అవయవాలు కాని ఉద్యోగ నిర్వాహణకు పనికిరావని... చట్టం చేసిన పెద్దలు అభిప్రాయ పడుతున్నారు కాబట్టి" చెప్పాడు పూజారి.

శ్రీధర్ ఆలోచనలో పడ్డాడు.

"ఇంత చిన్న ఉద్యోగానికి పనికిరానివాడు... కావాలంటే ప్రెసిడెంట్ పోస్టుకు కూడా పోటీ చేయొచ్చు.." నవ్వాడు పెద్దగా.

శ్రీధర్ ఒక నమస్కారం పెట్టి ఊరుకుని... ఇంటికి బయలుదేరాడు.

ఇంకా రెండు రోజుల్లో రిజల్ట్స్ వస్తాయని తెల్సింది. కంటి మీద కునుకు రావడంలేదు... ఏ పనిచెయ్య బుద్ధి కావడంలేదు.

ఇంక ఒక్కరాత్రే! ఈ రాత్రి గడిస్తే రేపు రిజల్ట్స్ వస్తాయి.టెన్షన్లో కునుకుపట్టలేదు.

రాత్రి తొమ్మిదయింది... తలుపు తట్టారెవరో, శ్రీధర్‌పోయి తలుపుతీశాడు... ఎదురుగా ఒక అపరిచిత వ్యక్తి... యువకుడు ఉన్నాడు.

"శ్రీధర్ ఎవరు?" అడిగాడు.

"నేనే... మీరెవరు?" ప్రశ్నించాడు.

తలూపాడు..

అతను శ్రీధర్‌ను పక్కకు పిల్చుకుపోయాడు రహస్యం చెబుతానన్నట్లు.

"నీకు ఉద్యోగం కావాలా?"

"ఇదే నా జీవితానికి చివరి ఇంటర్వ్యూ!" ఏడుస్తూ చెప్పాడు.

"మరి... పోటీ... ఉంది.. లక్షపైగా రెడీగా ఉన్నారు"

"అంటే...!"

"పిచ్చివాడా... ఉద్యోగం ఇస్తే లక్షకూడా ఇస్తామని తిరుగుతున్నారు, ఇంటర్వ్యూకు వచ్చిన వాళ్ళు"

... డబ్బుపెట్టి కొనుక్కునే స్తోమత ఉన్నవాళ్ళకి ఈ ప్యూన్ పోస్ట్ ఎందుకు?" అయోమయంగా అడిగాడు.

"ఇంతకీ నీకు కావాలా.. అక్కర్లేదా?"

"కావాలికాని... కొనుక్కోలేను..."

"హూ! ఊరికే వస్తుందనుకున్నావా? నీ మేనమామ ఉన్నాడా అక్కడ?" ఆ వ్యక్తి కోపంగా అడిగాడు.

మౌనంగా ఉండిపోయాడు.

"నన్ను సుబ్బారాయుడు గారు పంపించారు. లక్ష నువ్వు ఎలాగూ ఇవ్వలేవని వారికి తెలుసు. కనీసం యాభై వేలన్నా ఇస్తే.. మిగతా మెంబర్లకి ఎడ్జస్టుచేసి ఆర్డర్లు వేయిస్తానన్నారు" చెప్పాడు ఆగంతకుడు..

"నా దగ్గర అంత డబ్బులేదు" ఏడుస్తూ చెప్పాడు.

"ఆలోచించుకో... ఓ గంట ఆగివస్తాను. నువ్వంటే ప్రత్యేకాభిమానంతో ఆయన చెప్పారు. తర్వాత నీ ఇష్టం

"ఎన్నాళ్ళలో ఇవ్వాలి?"

"ఈ రాత్రికి... రేపు ఆర్డర్లు ఇస్తాను"

"అమ్మో... నా దగ్గర లేదు..."

"సరే! నీ ఇష్టం... మళ్ళీ వస్తా"

శ్రీధర్ తన తండ్రితో... తల్లితో... మంతనాలు చేశాడు వాళ్ళు... యాభై కాకపోయినా బేరం తగ్గించి... ఇరవైకో ముప్పైకో... ఒప్పుకోమన్నారు. కావాలంటే... వంటిమీద బంగారం ఇస్తానని తల్లి చెప్పింది. మిగతా బ్యాలెన్స్ రేపు అప్పుచేసి తెద్దామని తండ్రి చెప్పాడు.

గంట తర్వాత వచ్చిన అతనితో ముప్పైకి బేరం సెటిలయింది. ఇరవై వేల బంగారం చేతులు మారింది.

మరునాడు లిస్టులో.. తన పేరు చూసుకున్నాడు

శ్రీదర్. సుబ్బారాయుడు గది ముందు తచ్చాడుతున్న ఆగంతకుణ్ణి చూశాడు శ్రీధర్. అతను కూడా తనలాగే అక్కడ పనిచేసే ఒక క్లాస్ ఫోర్‌ఉద్యోగి..

తనంత అదృష్టవంతుడు.. తెలివిగలవాడు.. మరెవ్వరూ ఉండరని గర్వపడ్డాడు. లక్షకు పోయేదానిని ముప్పై వేలకే పట్టగలిగాడు. ముప్పై దేముంది... ఒక సంవత్సరం ఉద్యోగం రాలేదనుకుంటే సరిపోతుంది.

ఉద్యోగ రీత్యా అక్కడికి యాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న ఊరులో కుటుంబాన్ని మార్చాడు శ్రీధర్.

ఇన్నాళ్ళూ వాళ్ళంటే మొహం చూడని దూరపు బంధువులూ, స్నేహితులూ శ్రీధర్‌కు పిల్లనిస్తామని వెంటబడుతున్నారు. గిరాకీ తగిలే కొద్దీ రేటు పెంచేశాడు.

వచ్చిన వాళ్ళందరికీ ఉద్యోగం తెచ్చుకోవడానికి అరవై వేలయింది అది ఇస్తే కాని పెళ్ళిచేసుకోమని చెప్పసాగారు.

ఓరోజు సుబ్బారాయుడు దగ్గరికి అతని బాల్య స్నేహితుడు వచ్చాడు. అతిథి సత్కారాలూ.. మర్యాదలూ అయింతర్వాత అడిగాడు సుబ్బారాయుడు.

"రాఘవా! ఏంపనిమీద వచ్చావు. నన్ను వెతుక్కుంటూ ఇన్ని సంవత్సరాల తర్వాతొచ్చావంటే తప్పకుండా.. ఏదో విశేషం ఉండాలి."

"చిన్న సహాయం చేయాలి, మా అమ్మాయి అలివేలుకు ఒక సంబంధం చూస్తున్నాం" నసిగాడు.

"సంతోషం... డబ్బు కావాలా.. అప్పుగా?" అడిగాడు.

"అబ్బే... అదేం లేదు... కాస్త మాట సాయం..."

"భలేవాడివే... నా దగ్గర మొహమాటం ఎందుకు? నేనేం చెయ్యాలో చెప్పు... వీలైతే చేస్తా!" చెప్పాడు.

"మీ సంస్థలో ఓ కుర్రాడు పనిచేస్తున్నాడు... అతనికి మా అమ్మాయినచ్చింది.. కాని.." తడబడ్డాడు రాఘవ.

"అతని తల్లితండ్రులకు నచ్చలేదా?"

"ఊహూ! వాళ్ళు కట్నం చాలా ఎక్కువ అడుగుతున్నారు"

"ఎంతేమిటి?"

"అరవై వేలు కావాలట!"

"ఆఁ! ఇంతకూ ఆ అబ్బాయి ఏం పనిచేస్తున్నాడు? ఆఫీసరా?"

"అబ్బే... అటెండర్."

"అటెండర్‌కు... అరవై వేలా!?"

"ఊఁ! ఉద్యోగం కోసం లంచమిచ్చారట.... అది రాబట్టుకోవాలని వాళ్ళ తాపత్రయం అబ్బాయికి చదువుకు అయిన ఖర్చు... ఉద్యోగం ఖర్చు మానెత్తిన వేశారు."

నిర్ఘాంతపోయాడు సుబ్బారాయుడు.

"ఉద్యోగం కోసం లంచమిచ్చారా? మా సంస్థలో పనిచేస్తున్నాడా... నో...నో...!"

"ఊఁ! మీ సంస్థలోనే...!"



## టిఫిన్

"ఒరే గోపీ...మూతి సరిగ్గా కడుక్కునిరా...నీ మూతి చూస్తే ఇవాళ ఏ టిఫిన్ తిన్నావో తెలుస్తోంది."

"ఏం తిన్నానో చెప్పండి చూద్దాం?"

"ఉప్మా."

"ఛీ...ఉప్మా నిన్నటి టిఫిన్."

-కె.రాధా(మల్లారం)
మం:మలహార్-505 184
కరీంనగర్ - జిల్లా.

"అరే... మాదాంట్లో అయి ఉండదు... మా వాళ్ళు లంచాలు తీసుకోరు... ఉద్యోగాలు ఇవ్వడానికి" చెప్పాడు దృఢంగా.

"సుబ్బులూ! అందరూ నీలాగా సత్తెకాలపు సత్తెయ్యల్లాగే ఉంటారా? ఆ కమిటీ ఛైర్మన్ ఎవడో రాత్రికి రాత్రి కబురుపెట్టి డబ్బు తీసుకుని మర్నాడు ఆర్డర్లు ఇచ్చాట్ట... రాఘవ తనకు తెల్సిన సంగతి చెప్పాడు.

"ఇంతకూ ఆ అబ్బాయి పేరేమిటి? ఏ ఊరు?"

"పేరా...శ్రీధరట...ఊరు..."

అతను చెబుతుండగానే సుబ్బారాయుడు షాక్ తిన్నాడు.

"నువ్వేం చెయ్యాలంటే... మీ కిందివాడు కాబట్టి నువ్వు కాస్త దబాయించి...నచ్చ చెప్పాలి... అట్లాగని అస్సలు ఎగ్గొట్టను...ఓ ముప్పై ఇస్తాను" రాఘవ లేచాడు.

"అట్లాగే.... నేను మాట్లాడి కబురు చెప్తాను" చెప్పి పంపించాడు సుబ్బారాయుడు.

అతనికి తల తిరిగిపోతోంది. తనచేతులతో పదిమందిని నిజాయితీగా సెలక్ట్‌చేశాడు.

ఈ శ్రీధర్‌కు ఏజ్‌బార్ అవుతుందని... అంత మెరిట్ లేకపోయినా... జాలిపడి చేశాడు. అటువంటి వీడు తనపైన ఇంత అభాండం వేసేడేమిటా అని బాధపడ్డాడు.

వారం రోజులు కష్టపడి... రహస్యంగా విషయం సేకరించగలిగాడు. తనపేరు చెప్పి కొందరు ఆరాత్రికి రాత్రి డబ్బులు వసూలు చేశారు. తను ఆ సాయంత్రమే సెలక్ట్ చేసిన లిస్టు టైపు చేయించి సీలుచేయించాడు. మరి ఇదెలా జరిగింది?"

ఆలోచిస్తోన్న అతని కళ్ళల్లో నేలమీద వేస్టు పేపర్ బాస్కెట్‌లో దొర్లుతోన్న కార్బన్ పేపర్లు కనిపించాయి.

అతని నిర్లక్ష్యానికి ఓ నిరుద్యోగి బలి!

కాదు కాదు... ఓ ఆడపిల్ల తండ్రికి జరిమానా!

-విశాల.కె
వైఫాఫ్:విజయప్రసాదు.కె
ఏ.ఏ.ఓ, జీవిత భీమా సంస్థ
పోస్ట్ బాక్స్ నెం.11
కర్నూలు - 518 002.

★




డా॥శివ, కార్టూనిస్ట్, పోస్ట్:బషీరాబాద్, వయా:మోర్తాడ్, జిల్లా: నిజామాబాద్.